# ముహూర్తబలం



**ఆచారాలన్నీ చాదస్తాలు కాదని తెలియజెప్పే కథ**

**జి.పద్మావతి**

"నీ స్కూటీ నువ్వే డ్రైవ్ చేయి, నేను సరదాగా వెనకాల కూర్చుంటాను" షాపింగ్ చేసిన బట్టల కవర్లు రెండు చేతులతో పట్టుకుని అన్నాడు శశి.

"అబ్బా ఆశపడకే... నిన్ను నేను నమ్మను. నేనే వెనకాల కూర్చుంటాను. అది కూడా ఒక పక్కకి తిరిగి" నవ్వుతూ అంది శిరీష తాళం అతని చేతికిచ్చేసి.

"తప్పుతుందా! దగ్గరవుదామంటే దూరం.. దూరం అంటావు!" అంటూ బైక్ స్టార్ట్ చేశాడు.

"నీ బండికెప్పుడూ ఎందుకు ప్రాబ్లమ్ వస్తుంది? నాతో రావడానికి అలా ప్లాన్ చేస్తున్నావు కదూ"

"ఇలాంటి అనుమానాలన్నీ నీకు సినిమాలు చూసేగా వస్తున్నాయి. అయినా మొన్న మనం చూసిన సినిమాలో హీరో కిస్ ఇస్తే లవర్ ఎంతగా కోపరేట్ చేసిందీ.. అలాంటివి నేర్చుకోవాలి శిరీషా" చిలిపిగా అన్నాడు.

"దానికింకా టైమ్ ఉంది. నువ్వు ప్రోగ్రెస్ అవ్వకు" అంది.

అతని బండి రిపేర్ చేసే షాపు దగ్గర దిగిపోయి ఆమెకు 'బై' చెప్పాడు. శశిని చూస్తే జాలేస్తుంది? 'పాపం' అనుకుంది శిరీష. ఎప్పుడూ ఏదో ఒక అల్లరి చేసి ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాడు. తనకేమో ఎవరైనా చూస్తారని భయం. ఒక పక్క కంట్రోల్ తప్పి పోతానని భయం అనుకుంటూ 'బై' చెప్పింది.

బండిమీద వెనకాల కూర్చుని నడుం మీద తగిలీ తగలకుండా చేయి వేస్తాడు. కలిసి నడిస్తే అలవాటుగా చేయి తీసుకుని మునివేళ్లని ముద్దు పెట్టుకుంటాడు. అతని మీసం తగిలి గిలిగింతలు పెడుతుంది. జనం ఎక్కువ లేని వీధుల్లోకి రూటు మార్చేసి వెనకాల కూర్చుని గుసగుసగా ఏవో చెప్తూ చెవులు కొరుకుతాడు. డ్రైవింగ్ పట్టు తప్పితే వెనక నుండి హెల్ప్ చేసినట్లు ఒకటే అల్లరి. 'ఎవరైనా చూస్తారంటే అంత పట్టించుకునే ఖాళీ ఎవరికుంది?' అనడుగుతాడు. అతనితో ప్రతి నిముషం మధురమే. అవే జ్ఞాపకాలతో ఇంటికి చేరింది శిరీష.

ooo

బంతి పూలు ...లిల్లీ పూలు... రకరకాల గులాబీలతో అత్యంత సుందరంగా అలంకరించారు హాలంతా. కంటికి రంగులతో విందు చేస్తూ సువాసనలతో వాతావరణాన్ని పరిమళింప జేస్తూ ఎవరికోసమో వేచి చూస్తున్నట్లున్నాయి పువ్వులు. ప్రతి వాళ్లు ఇంకొకరితో మాట్లాడుకుంటూ హడావుడిగా ఉన్నారు. శశి మాత్రం శిరీష కోసం వెతుకుతున్నాడు. వారిద్దరికీ ఎంగేజ్‌మెంట్ జరుగుతోంది అక్కడ. వరుసకి బావా మరదళ్లే. శిరీష చదువు ముగించుకునే వరకు పెళ్లి ప్రయత్నాలు వద్దనేసరికి ఉద్యోగం వచ్చినా ఆమె కోసం నిరీక్షించాడు శశిధర్.

"శిరీష అదృష్టవంతురాలు. ఆరడుగుల అందగాడు... మంచి ఉద్యోగం. ఎన్నో సంబంధాలు కాదని శిరీషనే చేసుకుంటున్నాడు" శశిధర్ దూరపు బంధువు ఒకావిడ అంది.

"ఏం కాదు అతనే అదృష్టవంతుడు. బంగారు బొమ్మలా ఉంటుంది. చదువుకుంది, రేపో ఎల్లుండో ఉద్యోగం రాబోతుంది! ఇదంతా ఒక ఎత్తు అయితే ఇప్పటి పిల్లలకి వంటా వార్పూ రావు. కానీ శిరీష చక్కగా చేస్తుంది" అని శిరీష పిన్ని వాదించుతూ ఒకరికొకరు ఆట పట్టించుకుంటున్నారు. గౌరీపూజకి సమయం మించిపోతుందని పంతులుగారు పిలవడంతో పెళ్లికూతుర్ని తీసుకొచ్చి కూర్చోబెట్టారు. కనకాంబరం రంగు పట్టుచీరలో ముగ్ధ మోహనంగా పూలతో పోటీపడుతున్నట్లుగా ఉంది శిరీష.

"ఎప్పుడూ నిండా కప్పేసే డ్రస్సులే తప్ప ఇలా చీరతో ఎప్పుడైనా కనువిందు చేశావా?" నెమ్మదిగా అన్నాడు. ఉలిక్కిపడింది శిరీష. ఎప్పుడొచ్చాడో వెనక్కి వచ్చి చెవిలో గుసగుసలాడుతున్నాడు. "ఏయ్...అందరూ ఆట పట్టిస్తారు. నన్ను కాస్త స్థిమితంగా పూజ చేయనివ్వు" స్థిరంగా అంది.

"శశీ ఇప్పుడే కొంగుపట్టుకు తిరుగుతున్నావు. పెళ్లయితే మేం గుర్తుంటామా?" ఆడవాళ్లెవరో అన్నారు.

"అందుకేగా పెళ్లి చేసేది! పెళ్లి చేసుకుని అత్తల్తో, పిన్నిల్తో ఎవరైనా కబుర్లు చెప్తారా?" అన్నాడు. నవ్వులాటల్లో కార్యక్రమం పూర్తి అయ్యింది. భోజనాలయ్యాక హేండ్ వాష్ చేసుకోడానికి వెనక్కి వచ్చింది శిరీష. ఎవరూ లేకుండా చూసి దగ్గరకొచ్చాడు శశి.

"హా... మేరే ప్రేమ్‌కీ రాణీ... కితనా ఖూబ్‌సూరత్ హై తూ" అంటూ నడుం దగ్గర జాకెట్‌కీ చీరకీ మధ్య ఖాళీలో చేయి వేసి దగ్గరగా లాక్కున్నాడు. అతని వెచ్చని స్పర్శ ఆమెను పరిసరాలు మరిపించేలా చేసింది. ఇంకా గట్టిగా వంటికి అదుముకున్నాడు. తల ఆమె భుజం మీద ఆనించి "పెళ్లికూతురు పెళ్లి కొడుకుని మాత్రమే ఊరించాలి. అందరూ నిన్నే చూస్తున్నారు చూడు" అంటూ మెడ మీద చుంబించాడు.

శిరీషకి శరీరం స్వాధీనం తప్పుతోంది. చేయి పైకెత్తి అతని జుట్టులోకి చొప్పించింది. "శిరీషా నీకేదో పోస్టు వచ్చింది. సంతకం చేసి తీసుకోవాలట" గట్టిగా వినపడేసరికి ఇహలోకంలోకి వచ్చింది.

"శశీ ఎవరో పిలుస్తున్నారు" నింపాదిగా అంది.

"ఎవరో కాదు మీ పిన్నే. పానకంలో పుడక" ఉడుక్కుంటూ అన్నాడు.


సాయంత్రానికి అతని చూపులు తట్టుకోలేక చుడీదార్ వేసుకుంది. పసుపు అంటుకుందంటూ మెడంతా తడిమాడు. "మన అదృష్టం చూశావా? పెళ్లి ముహూర్తం ఎప్పుడో పెట్టేవారు, నీకు ట్రైనింగ్ డేట్ వచ్చేసరికి వారం రోజుల్లో ఫిక్స్ చేశారు. ఇంతకీ మనకి 'అది' ఎప్పుడంటావు? నువ్వు బెంగుళూరు ట్రైనింగ్‌కి వెళ్లొచ్చేకా.. ముందా? అయినా ముహూర్తాలు అవసరమంటావా? ఈలోపే నిన్ను ఎగరేసుకుపోతాను మీ పిన్ని విలన్లా అడ్డుపడినా సరే. నేనింత మాట్లాడుతున్నా ఏం చెప్పవేంటి?" అంటూ తనవేపు తిప్పుకున్నాడు శశిధర్.

“పెళ్లవ్వగానే సాయంత్రం ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కెళ్లాలి. నిన్ను వదిలి ఎలా వెళ్లను. నువ్వూ సెలవు పెట్టి వచ్చేయి” గోముగా అంది శిరీష.

“అంత వరం ఇస్తే వదులుకుంటానా? డన్” అన్నాడు శశి.

“పెళ్లి బట్టలకు వెళ్లాలంట. సాయంత్రం ఆఫీసవ్వగానే ఇంటికి వచ్చేస్తే మనం బండి మీద వెళ్దాం. అమ్మా వాళ్లు ముందు వెళతారట” శిరీష అంది.

“మీ కాపలా పిన్నిని కూడా పంపించేయి” గట్టిగా అన్నాడు. అతను అన్న తీరుకి చాలా సేపు నవ్వుకుంది శిరీష.




○○○

‘అయిదవుతోంది. శశి ఇంకా రాలేదేమిటా?’ అని అటూ ఇటూ తిరుగుతూ మేకప్ మళ్లీ మళ్లీ చూసుకుంటోంది శిరీష. రాగానే ఇద్దామని కాఫీ కలిపి ఫ్లాస్క్‌లో పోసి రెడీగా పెట్టుకుంది.

“హాయ్! మేరీ దిల్‌కీ రాణీ” శశి గొంతు వినపడి వెనక్కి తిరిగింది శిరీష. అప్పటికే ఆమెను మొత్తం చుట్టేశాడు శశి.

“టైమవుతుంది శశీ. కాఫీ తాగు. వెళ్లిపోదాం ఇంకా బట్టలు, నగలూ... కొనాలట. లేటవుతుంది”

‘‘నిన్నిలా చూస్తుంటే ఇప్పుడే ముద్దుల్లో ముంచెత్తాలనుంది”

“పెళ్లి అవనీ శశీ” అంటూ తల పైకెత్తింది. అతను వినే మూడ్‌లో లేడు.

అరచేతుల్లోకి ఆమె ముఖారవిందాన్ని అపురూపంగా తీసుకొని చెక్కిలి మీద పెదవులానించాడు. చెంపల మీద నుండి చుబుకంపై ఆనించాడు. తన్మయత్వంతో కళ్లు మూసుకుంది శిరీష. తొలిముద్దు అందుకునే ఆత్రంలో ఆమె పెదిమలు అదురుతున్నాయి. ఎంతకీ దరి చేరదేమన్న ఆత్రంతో కళ్లు తెరిచి చూసింది శిరీష. కళ్లకెదురుగా అతని కళ్లు... ఇంకా దగ్గరగా జరిగాడు. “దట్స్ గుడ్. కళ్లు మూసుకుంటే ఎలా” అంటూ ఆమె లేత పెదవులని సున్నితంగా అందుకున్నాడు.

అతని భుజం మీద చెయ్యి గుచ్చి పట్టుకుంది శిరీష.

రెండు... మూడు అంటూ మళ్లీ మళ్లీ పెట్టాడు శరీరం అదుపు తప్పి... భారం అంతా అతని చేతులపై వేసేసింది శిరీష. కళ్లు మూసేసింది. ఉక్కిరిబిక్కిరిగా ఉంది. ఇష్టమైన సాంగత్యం ఇంత మధురంగా ఉంటుందా అనుకున్నంతలోనే... మూసిన కనురెప్ప లపై పెదవులానించాడు. వేరే ప్రపంచం ఏదో కనిపి స్తోంది.

వాళ్ల ఏకాంతాన్ని భగ్నం చేస్తూ ఫోన్ మోగింది. శిరీష ఈ లోకంలోకి వచ్చింది. ఎలర్ట్ అయిపోయింది. "హమ్మో! తప్పు శశీ. వాళ్లేమైనా అనుకుంటారు. పద బయలుదేరదాం" అని గబగబా బైటికొచ్చేసింది.


ooo

స్టేషన్ అంతా హడావుడిగా ఉంది. బెంగుళూర్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ మరి కాసేపట్లో వస్తుందని ఎనౌన్స్‌మెంట్ విన పడుతోంది. శిరీషని ట్రైన్ ఎక్కించడానికి వచ్చిన వాళ్లు పెళ్లిలో జరిగినవి ముచ్చటించుకుంటున్నారు. శిరీష మాత్రం శశి కోసం వెతుకుతోంది. ఆమె ట్రైనింగ్ కోసం ముందుకు మార్పించిన ముహూర్తానికే వారి పెళ్లి ఘనంగా జరిగింది. మిగిలిన కార్యక్రమాలు పూర్తి కాకుండా ఊరు దాటి వెళ్లకూడదని వధూవరులను ఆ ఊరి పెద్దమ్మవారి గుడికి తీసుకెళ్లారు. లగేజీ సర్దుకోవా లని అక్కడ నుండి త్వరగా వచ్చేసింది శిరీష. కూడా పెద్దవాళ్లుండాలని పిన్నిని కూడా పంపించారు. శశితో పాటు మిగిలిన వాళ్లు గుడి దగ్గరే ఉండిపోయారు. తర్వాత ఒక్కసారి తన సెల్‌కి ఫోన్ చేశాడంతే. అప్ప ట్నుండీ కనపడలేదు. ఇప్పుడు స్టేషన్‌కి కూడా రాలేదు. అతను, కూడా ఉన్నంత సేపూ తెలియలేదు. ఎంతో బాధగా, వెలితిగా ఉంది అనుకుంది శిరీష. 'కోపం వచ్చిందేమో, తన హడావుడి తనది. చాలాసార్లు హర్ట్ చేశాను. తనకి నచ్చినట్లు చేయవల్సిందేమో? అందుకే శశి రాలేదేమో' ఎన్నో ప్రశ్నలతో ఆమె ప్లాట్‌ఫాం అంతా కళ్లతో చూస్తూనే ఉంది. శశిధర్ సెండాఫ్ ఇవ్వకుండానే వెళ్లవలసి వస్తోందా? సెల్‌కి రింగ్ చేస్తే పనిలో ఉన్నా నంటాడు. ఆమె ఆలోచనల్లో ఉండగానే ట్రైన్ రావడం సామాను లోపల సర్దడం జరిగిపోయాయి. నింపాదిగా ట్రైన్ కదిలింది.

"శిరీషా! ఏదో పనిలో ఉండుంటాడు. అంతగా దిగులుపడకు!" అంటూ ఆమె పిన్ని నచ్చజెప్పింది.

అందరూ బోలెడన్ని జాగ్రత్తలు చెప్పి వెనక్కి వెళ్లి పోయారు. ఎవరికీ కూడా అతనెందుకు రాలేదు అన్న ఆలోచనే లేదు... తిట్టుకుంది. చివరి దాకా తల కిటికీకి ఆనించి చూసింది.

'అతన్ని చాలాసార్లు డిస ప్పాయింట్ చేశాను. అందుకే కోపం వచ్చింది. నెగ్లెక్ట్ చేశానని బదులు తీర్చుకుంటున్నాడు. అయినా ఎంత దగ్గర చుట్టా లైతే మాత్రం సమయం సందర్భం ఉండొద్దూ' కావా లని కోపం తెచ్చుకుంది శిరీష. ఆమె కళ్లల్లో సన్నటి నీటిపొర. "పెళ్లయితే ప్రేమ తగ్గిపోతుందా పిన్నీ" శిరీష అడి గింది.






"స్టేషన్‌కి రాలేదని అప్పుడే శశి ప్రేమను అనుమాని స్తున్నావా?" తిరిగి ప్రశ్నించింది ఆవిడ శిరీషని. "నీ మీద ప్రేమ ఉండబట్టే మూడేళ్లు వెయిట్ చేశాడు. ఇప్పుడు పెళ్లయినా కూడా దూరంగా వారం రోజులు వెళ్లడానికి అభ్యంతరం పెట్టలేదు. నీ కెరీర్ పాడవకూడ దని తనే ఎడ్జస్ట్ అవుతున్నాడు. కాదంటే నన్ను తిట్టుకుం టాడు" అంటూ ఏవేవో కబుర్లు చెప్పి ఆమె మూడ్ మార్చింది.

ooo

పనిలో పడిపోయిన శిరీష జరిగినవేం గుర్తూ తెచ్చు కోలేదు. ఎక్కువసేపు ట్రైనింగ్ సెంటర్‌లో ఉండడంతో సెల్ స్విచ్ఛాఫ్ చేసి ఫోనూ చేయలేదు. మూడు రోజులూ పూర్తయ్యాక తిరిగి వెళ్లే ముందు బెంగుళూరులో షాపింగ్ చేద్దామని బయలుదేరారిద్దరూ.

"శశి వస్తే ఎంచక్కా ఊటీ వెళ్లేవాళ్లం. ఎంతోమంది కొత్త జంటలు అక్కడికే వెళ్తారు" పిన్నితో అంది శిరీష.


"నన్నేం చేస్తావ్. మీ బాబాయి వస్తే నలుగురం వెళ్దాం! ఆయన్నీ రప్పించు!" నవ్వుతూ అంది ఆవిడ.

ఇంతలో రూం బోయ్ వచ్చి ఫ్లవర్ బొకే ఒక లెటర్ ఇచ్చి వెళ్లాడు శిరీషకి. ఫ్రం ఎడ్రస్ చూసి ఎగిరి గంతే సింది శిరీష. "పిన్నీ శశి కొరియర్‌లో లెటర్ పంపాడు!" అంటూ అరిచింది. ఇప్పుడూ ఆమె కళ్లల్లో సన్నని నీటి పొర అక్షరాలు సరిగా కనప డక కళ్లు తుడుచుకుని చదువుకుంది.

"హాయ్ మేరీ దిల్ కీ ధడ్‌కన్" ఎప్పుడూ అతనికి హిందీలో అనడం అలవాటు కదా అనుకుంటూ ఉత్తరం మీద ముద్దు పెట్టు కుంది. "నా మీద కోపం వచ్చింది కదూ. నీకు దూరంగా ఉండడానికి చాలా అవస్థ పడ్డాను. అందుకే స్టేషన్‌కి

## 'వధువు' అనుష్క?

ఏ ముహూర్తాన 'వరుడు' సినిమా నిర్మాణం గురించి అనుకున్నారోగానీ ఇంతదాకా ఆ సినిమా సెట్స్‌కి వెళ్లలేదు. 'అతిథి' సినిమా వచ్చి ఏడాది ఎప్పుడో దాటిపోయింది. దాని తర్వాత మహేష్ బాబు నటిస్తున్న ఈ 'వరుడు' సినిమాకి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకుడు. 'వరుడు'కి జంటగా పార్వతి మెల్టన్ అని ఇంతకాలమూ ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు అనుష్క 'వరుడి'కి 'వధువు'గా నటించబోతున్నట్టు ఫిలింనగర్ వార్తలు. 'అరుంధతి'తో సరికొత్త క్రేజ్ సంపాదించుకున్న అనుష్క - తొలిసారిగా మహేష్ బాబుతో నటించబోతోందన్నమాట.




కూడా రాలేదు. నిన్ను చూస్తే ఐస్‌క్రీం తిన్నట్లు తినేయా లనిపిస్తుంది. చూడకుండా ఆఫీసులోనే ఉండిపో యాను. ఇంతా దేనికంటే... ఆ రోజు పెళ్లి జరిగాక గుడి కెళ్లాం కదా. నువ్వు వెళ్లిపోయావు. నేనూ అమ్మా, ఇంకా ఫ్రెండ్స్ ప్రశాంతంగా ఉందని అక్కడే కూర్చున్నాం. ఆ రోజు గుడిలో హరికథా కాలక్షేపం జరుగుతోంది. సర దాగా అందరం కూర్చున్నాం. చాలా శ్రద్ధగా విన్నాను. ఆయన చెప్పిన దాంట్లో నాకర్థం అయింది ఏమి టంటే... భార్యాభర్తల తొలి కలయిక పెద్దల ఆశీర్వా దంతో మంచి ముహూర్తంలో జరగాలంట. అప్పుడే వారు నిండు నూరేళ్లు అనుకూలంగా అనురాగంగా ఉంటారట. అలా కలిసిన వధూవరులకు చక్కని పిల్లలు పుడతారట.

నువ్వు అంటూ ఉంటావు చూడు సమయం.. సందర్భం ఉండాలి అని అది కరెక్ట్. అలా సమయం సందర్భం లేకుండా భర్తతో కలిసిన స్త్రీకి రాక్షసుల్లాంటి వారు పుట్టారని స్వామీజీ చెప్పారు. పూర్వం పెళ్లయ్యాక పెళ్లికూతురితో పాటు ఇద్దరు స్త్రీలు ఆ ముహూర్తం వేళ వరకు కాపలా ఉండేవా రట. (మీ పిన్నిలాగా అన్నమాట) జీవి తంలో భార్యాభర్తలు ఇక విడిపోరట. నిన్ను చాలా సార్లు ఇబ్బంది పెట్టాను. సారీ.. మంచి సంసారానికి ఇన్ని పాటించాలని నిజంగా నాకు తెలియదు. ఇద్దరికీ ఇష్టమైతే చాలనుకున్నాను. నువ్వు నా బంగారానివి, మనిద్దరం ఎప్పటికీ ప్రేమగా ఉండాలి. నూరేళ్లు కలిసి ఉండాలి. మన పిల్లలు మంచి భావిపౌరులుగా ఉండాలి. ఎంతో అందంగా నీలా ఉండాలి.

అందుకే దగ్గరగా ఉంటే పోకిరీ వేషాలేస్తానేమో అని దూరంగా ఉండిపోయాను. పిన్నికి తెలుసు నేనెం దుకు రాలేదో... ఫోన్ చేసి ఉండచ్చు కదా అని నువ్వు అనుకోవచ్చు. చేసుంటే నువ్వు రమ్మంటావు లేదా బాధ పడ్తావు. మొదటిది కుదరదు. రెండోది నువ్వు బాధప డితే నే తట్టుకోలేను. అయినా విరహంలో ఎంత ఆనందం, థ్రిల్ ఉన్నాయో చూద్దామని చేయలేదు.

మన సంసారపు తొలి అడుగులు మంచి ముహూ ర్తంలో పెద్దవారి నీడలోనే వారి అడుగుజాడల్లో సాంప్ర దాయబద్ధంగా వేద్దామని దూరంగా ఉన్నాను. వాళ్లు ఎప్పటికీ విడిపోరట. ముహూర్త బలం అంటే అదేనట. ఏడేడు జన్మలు కలిసి ఉండాలనే ఈ ఏడు రోజుల ఎడ బాటు. స్వీట్ కిసెస్ టూ మై స్వీట్ హార్ట్. బై...!''

అంటూ పెద్ద ఉత్తరం రాశాడు.

ఏడు గుర్రాల రథం ఎక్కి ప్రపంచం అంతా చుట్టి వచ్చినంత ఆనందంగా ఉంది శిరీషకి.

"పిన్నీ" అంటూ ఆమెను పట్టుకుని గట్టిగా ఏడ్చే సింది. ఆనందంతో ఉక్కిరిబిక్కిరైంది.

"పానకంలో పుడకని నన్నెందుకు కౌగిలించుకో వడం. సాయంత్రం ట్రైనెక్కాలతాం కదా... కాస్త ఆగు!" చిలిపిగా అందావిడ.

"ఛీ ఫో పిన్నీ. అన్నీ తెలిసే నాకు చెప్పలేదు!" గోముగా అంది.

"తోడుగా పెద్దాళ్లను పంపేది ఆ నిమిషం దాకా మీలాంటి వాళ్లకి అడ్డం పడ్డానికే"

"పెళ్లికన్నా తొలి కలయికకే ఇంపార్టెన్స్ ఎక్కువా?" అనడిగింది.

"రెండూనూ.. అదెలాగూ మంచి టైమ్‌కే చేస్తాం. తరువాత ఆపలేం కదా"

"మరి నీకెవరు వచ్చారు పిన్నీ అత్తారింటికి నీ కూడానూ"

"ఇంకెవరూ మీ అమ్మే వచ్చింది. బాబాయికేమో ఇంకో పానకంలో పుడక గారు. వ్రతాలూ, వాయి నాలూ అవీ ఇవీ అయ్యేసరికి వారం అయింది"

"నా మీద కసి తీర్చుకున్నావన్నమాట" నవ్వుతూ అంది శిరీష.

మనసు నిండా శశిధర్ ఆలోచనలతో ప్రణయరా జ్యపు అంచులు చూడ్డానికి ఉత్సాహంగా సాయంత్రం ట్రైన్ ఎక్కింది శిరీష.

## దటీజ్ కరీనా!

కరీనాకపూర్ 2000 సంవత్సరంలో సినీరంగ ప్రవేశించింది. అప్పుడే అందామె- 'రాబోయే పదేళ్లు నావే' అని. ఆమె ఏ నమ్మకంతో అన్నదో అలాగే బాలీవుడ్‌ని ఏలిందామె. ఆమె సహచరులు రాణీముఖర్జీ, ప్రీతీ జింతా లాంటి వాళ్లు కెరీర్‌లో కాస్త తడబడుతూనే వున్నా కరీనా మాత్రం నిలకడగా తన డిమాండ్‌ని కొనసాగిస్తూ వస్తోంది. ప్రస్తుతం కత్రినా కైఫ్, ప్రియాంకా చోప్రాల క్రేజ్‌లో సైతం కరీనా తనదైన గుర్తింపుతో బిజీగా వుంది. దటీజ్ కరీనా అంటున్నారు బాలీవుడ్ సినీపండితులు.

